GOOD SHINING!!! BEST QUALITY!!! CHEAP RATES!!!
TEL. STARLO REGD. ESTD. 1923
INDIAN STARLO DIAMONDS
SIZE
1.2.3.1 100 Rs. 25
2.3.4.5 " 17
6.7.8.9.10 " 15
11 to 20 " 14
ORDER WILL BE SENT ACCORDING TO MARKET FLUCTUATIONS

Reg. No. 1118.
విడిపత్రిక ఒక అణా.
ఆంధ్రపత్రిక
316312
Founder ; K. NAGESWARA ROW
VOL 32· THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 18-4-1945 No. 15

'జర్మనీ, జపాన్‌లు బేషరతుగా లొంగిపోవాలి'

జర్మనీపై సోవియెట్ వెల్లువ: ప్రజలకు హిట్లర్ హెచ్చరిక

బర్లిన్ రష్యన్లో ఫిరంగుల విజయ ఘోష

లండన్, ఏప్రిల్ 16: హిట్లరు కొత్త పద్ధతిని అవలంబించినాడు. తూర్పు రష్యన్ సేనల విషయము తెలియగానే హిట్లరు చెప్పిన విషయము ఇది:

"ఏ సైనికోద్యోగి ఎవరుకు మళ్ళీ ప్రయత్నము చేసినా వెంటనే కాల్చి వేయవలసింది" ఎంత గొప్ప ఉద్యోగిని అయినా సరే కాల్చివేయవలసిందే. జర్మనులందరు ఈ పని చేసి దృఢ నిశ్చయముతో పోరాడి రష్యన్ బోల్షివిక్కులను రక్తవాహినిలో ముంచివేస్తారని జర్మను ప్రజానీకము ఉంది."

అని హిట్లరు చెప్పినట్లు ఈ విషయముగా ప్రకటించినాడు.

"అతడు (స్టాలిన్) జర్మనీని ఛిన్నాభిన్నములు చేసి మన జాతిని నిర్మూలనము చేయదలచుకొన్నాడు. తూర్పు రంగములో ఉన్న సేనలకు వారు ఏవిధముగా స్త్రీలతోనూ పిల్లలతోనూ వృద్ధులతోనూ ప్రవర్తించేది అనుభవమే. వృద్ధులను పసివాండ్లను ఖూనీచేసి వేస్తారు. స్త్రీలను వారి చిత్త వృత్తులకు అనుగుణముగా ఉపయోగించుకొంటారు. మిగతావారిని సైబీరియాకు తోలుతారు.

కిందటి జనవరి నెల నుంచి బలవత్తరమయిన ప్రథమ శ్రేణిని తయారుచేయడానికి అన్ని పనులూ చేసినాము. శత్రువును సమస్త ఆయుధాలతోనూ ఎదురుకొన్నాము. ఎదురుకొనబోతున్నాము.

... చేయవలెను. సర్వ ప్రమాణాలతో ప్రయోజనము లేదు. ... దానిని ప్రమాణము చేయవలెను.

సుమహా విపరీత సమయములో జర్మని అంతా మీమీద ఆధారపడి వుంది. మీరు మీ విధ్యుక్త కర్తవ్యాన్ని నెరవేర్చవలెను. ఇంతవరకున్నా లోకానికి విధిక్రమించి ... మా ... అంటే వాడు మరణించినాడు. అది విధికృతము. జర్మన్ రాజధానీ నగరములో రష్యన్ ... రక్తపాతము అయిపోవలెను.

విదేశాంగమంత్రుల సమావేశం

వాషింగ్టనులో జరుగుతుందని సూచన

వాషింగుటను, ఏప్రిలు 16: ఐదు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు వారాంతాన బహుశా వాషింగుటనులో సమావేశం కావచ్చు. ఈ సమావేశ ఫలితంగా పోలిష్ సమస్యా పరిష్కారం చేకూరుతుందని ఊహించడమవుతున్నది.

అప్పటివరకు అమెరికా యుద్ధం సాగిస్తుందని కొత్త అధ్యక్షుని ప్రసంగం

ప్రపంచశాంతికి బలీయమైన మిత్రరాజ్యసంస్థ ఆవశ్యకత

యుద్ధ నిర్వహణకై మిత్రరాజ్యాలు అనుసరిస్తున్న సర్వతోముఖ వ్యూహంలో ఏ విధమైన మార్పూ వుండబోదని అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రూమన్ కాంగ్రెసు సమావేశంలో ప్రథమ పర్యాయం ప్రసంగిస్తూ తెలియజేశాడు. "శత్రురాజ్యాలు బేషరతుగా లొంగి పోవాలన్నదే మా వరతు. ఈ విషయమై జర్మనీ జపానులు లవలేశమైనా శంకించవలసిన అగత్యంలేదు. శత్రు ప్రతిఘటన నామరూపాలు లేకుండా పోయేవరకూ మా అమెరికన్ సేనలు స్వాతంత్ర్య సమరాన్ని సాగించి తీరుతవి."

వాషింగ్టన్, ఏప్రిల్ 16: నేటి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ రూజ్‌వెల్టును గురించి ఈ విధముగా స్మరించినాడు.

"ఈ సమయములో ఆయన్ను గురించి చెప్పడానికి మాటలు చాలవు. శ్రద్ధాభక్తులతో మౌనముగా ఉండడమే పరమ ధర్మము. అయితే ఈ సమయములో — ప్రపంచ స్థితిగతులన్నీ అతి వేగముగా మారిపోతున్న ఈ సమయములో — మన మౌనము మన మిత్రులకు అపార్థహేతువు కావచ్చును. మన శత్రువులకు ఆశకు పురి కొల్పవచ్చును.

రూజ్వెల్టు కర్మమూర్తి, న్యాయమూర్తి. స్వాతంత్ర్యము కోసము ఆయన పోరాడినాడు. అదే మన లక్ష్యమున్నూ. ఆలక్ష్యముకోసము అశేషజనము హతము అయింది. ఆలక్ష్యముకోసమే ఆయన అంతకాలము జీవించినాడు. మరణించినాడు.

శాంతిసాధన కున్నూ ప్రపంచాభివృద్ధికిన్ని అమెరికా నాయకత్వము వహించవలెనని లోకము ఎదురుచూస్తూ ఉంది. అంతటి నాయకత్వము వహించడానికి ముందుగా సహనము కావలెను. ధైర్యము ఉండవలెను. ఎంతో దూరదృష్టిన్ని ఉండవలెను. ఇవన్నీ జాతి అంతా ఏకకంఠముతో ఉంటే సాధ్యములు అవుతవి. జాతీయలక్ష్యాలను అందరూ ఏకము అయి గౌరవించవలెను.

పతనము అయిపోతూ ఉన్న ఈ జగత్తులో దేశాంతరాలలోనూ ఖండాంతరాల లోనూ స్వాస్థ్యము ఉంటుందనుకోవడము వ్యర్థము. స్వాస్థ్యము అనేది న్యాయము మీద ధర్మముమీద ఆధారపడి ఉంటుంది

2 వ పేజీ చూడుడు

త్వరలో ఆసఫాలీ గారి విడుదల?

(ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఆసఫాలీగారిని పంజాబులోని గురుదాస్‌పూర్ జైలుకు ఇటీవలనే మార్చారు. అస్వస్థులై వున్నారు కాబట్టి ప్రభుత్వం వీరిని త్వరలో విడుదలచేయ బోతున్నదని ఇక్కడ వినవస్తున్నది.

బర్లిన్‌పై రష్యన్ విజృంభణ

త్వరలోనే రష్యన్, అమెరికన్‌బలాల కలయిక

బర్లిన్, ఏప్రిల్ 16: ఓడర్ నదీ తీరంలోని ఫ్రాంక్‌ఫర్టు క్యూస్ట్రిన్ రంగంలో ఈ ఉదయం రష్యనులు పెద్ద పెట్టున ముట్టడి ప్రారంభించారని జర్మన్ వార్తా సంస్థ ప్రకటిస్తున్నది.

ఓడర్ నది ముఖద్వారం బాల్టిక్ రేవు స్టెటిన్‌కు 30 మైళ్లు ఎగువగా రష్యనులు ఒక స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారని జర్మన్ ఏజెన్సీ తెలియజేస్తున్నది.

పశ్చిమదశనుంచి పురోగమిస్తున్న మిత్ర సేనలను కలుసుకోడానికి మార్షల్ స్టాలిన్ సరాలు ఈ ప్రాంతీకాలాన 200 మైళ్ల రంగంలో మూడుచోట్ల తీవ్రమైన ముట్టడి ప్రారంభించినవి. ఆమూడు స్థానాలు (1) ఓడర్ నదీతీర మధ్యలో-క్యూస్ట్రిన్‌కు ఉత్తరంగా, ఫ్రాంక్‌ఫర్టుకు దక్షిణంగా (2) నైస్ నది ఒడ్డున ఫోర్‌స్టువద్ద; బర్లినుకు 70 మైళ్లు ఆగ్నేయంగా (3) బర్లినుకు ఈశాన్యంగా 48 మైళ్ల దూరంలో ఓడర్ నది వద్దున ష్వెట్ పట్టణంవద్ద.

ష్వెట్ పట్టణంవద్ద రష్యనులకు సాధనం లభ్యమైంది. ఈ స్థావరానికీ, జనరల్ సింప్సన్ అధ్వర్యంకింద పోరాడుతున్న అమెరికన్ నవమ సైన్యానికీ దూరం 110 మైళ్లు. ఫోర్‌స్టువద్ద వున్న రష్యన్ సేనలకూ, డెస్సావద్దవున్న జనరల్ పాటన్ సేనలకూ మధ్య దూరం 90 మైళ్లు మాత్రమే.

మూడే మూడు రోజులలో మిత్రసేనల కలయిక!

రష్యన్ సేనలు, జనరల్ పాటన్ సేనలు బర్లినుకు దక్షిణంగా 72 గంటల వ్యవధిలో కలుసుకోవచ్చునని రాయిటర్ మిలిటరీ విలేఖరి తెలియజేస్తున్నాడు.

బర్లిన్, డ్రెస్డెన్‌ల మధ్య జర్మన్ సేనలు విస్తారంగా కేంద్రీకృతమైవున్నవి. వీటిమీదనే రష్యన్ సేనలు దబ్బమీద దెబ్బ తీయడానికి ప్రయత్నిస్తున్నవి.

రష్యన్ బలాలు క్యూస్ట్రిన్ సమీపమునలో ఓడర్‌నది ఒడ్డున చేరి 75 రోజులైంది. బర్లిన్‌పై తమ సేనల కొత్త విజృంభణను గురించి ఇంతవరకు మాస్కో ప్రభుత్వం ఎట్టి ప్రకటనలను చేయలేదు. ఎగువ సైలీషియాలో భయంకరమైన యుద్ధం జరుగుతున్నది.

ఓడర్ రంగంలో బర్లిన్ దిశగా ప్రారంభమైన కొత్త విజృంభణను గురించి రష్యనులు ఏ విధమైన ప్రకటనా చేయలేదు. కొత్త ముట్టడి ప్రారంభమైన మూడు నాల్గు రోజుల వరకూ ఆ ప్రస్తక్తి తేకపోవడం రష్యనులకు రివాజే.

ఫిరంగుల ఘోష

ఓడర్ రంగంలో ప్రారంభమైన రష్యన్ ఫిరంగుల ఘోష బర్లిన్ నగరములో వినబడుతున్నదని జర్మన్ విదేశ వార్తాసంస్థ విలేఖరి వాల్టర్ ష్మిట్ తెలియజేస్తున్నాడు. బర్లిన్‌పై బ్రహ్మాండమైన ముఖాముఖి ముట్టడి ప్రారంభమైందని కూడా ఇతడే వ్రాస్తున్నాడు.

బర్లిన్ నగరానికి 28 మైళ్లలో రష్యన్లు!

లండన్, ఏప్రిల్ 16: రష్యన్ సేనలు ఓడర్‌నదికి పశ్చిమంగా 12 మైళ్లు పురోగమించి సీలో అనేప్రాంతాన్ని చేరినవనీ, బర్లిన్ నగరానికీ సోవియెట్ దళాలకూ మధ్య ప్రస్తుతం దూరం 28 మైళ్లు మాత్రమేననీ బర్లిన్ మిలిటరీ ప్రతినిధి తెలియజేస్తున్నట్లు జర్మన్ న్యూస్‌ఏజన్సీ ప్రకటన.

ఓడర్‌కు పశ్చిమంగానూ, బర్లిన్‌నగరానికి అభిముఖంగానూ రష్యనులు త్రికోణాకారంగల కొంతమేరను ఆక్రమించారనీ ఈ త్రికోణం అడుగుభాగం నిడివి 20 మైళ్ళు వుంటుందనీ కూడా ఇదే ప్రకటనవల్ల తెలుస్తున్నది.

రూజ్వెల్టు వీలునామా

న్యూయార్కు, ఏప్రిలు 16: కీర్తిశేషుడు రూజ్వెల్టు వీలునామా ఇవ్వాళ వెల్లడి అయింది. ఆయన పెళ్లాం ఆయన స్వంత ఆస్తి అనుభవించవచ్చు. తన జీవిత పర్యంతం వాడుకోవచ్చు. మిగిలిన ఆస్తి అమెరికా ప్రభుత్వానికి దత్తమౌతుంది. పక్షవాతం ఆస్పత్రి, చర్చి మొదలైన సంస్థలకు దానాలు చేశాడు.

ధృవశాంతి: గాంధీజీ సూచన

మహాత్ముడు చేసే ప్రకటనద్వారా ప్రపంచానికి భారతవాణి వినిపిస్తుంది



బొంబాయి, ఏప్రిల్ 17:

లోకశాంతికి పథకం వేయడానికని సమావేశం కానున్న శాన్ ఫ్రాన్సిస్కో సభ విషయమై గాంధీజీ ఇప్పుడు ముఖ్యమైన ప్రకటనమునాయిదా వ్రాస్తూ ఉన్నారని ఫ్రీ ప్రెస్ జర్నల్ వ్రాస్తున్నది.

భారతదేశంలోని సంగతి సందర్భాలను గురించి గాంధీజీ నిమగ్నులై ఉన్నా గాంధీజీ లోక పరిస్థితిని వీక్షిస్తూనే ఉన్నారుగాని ఉపేక్షించలేదని ఈ పత్రిక వ్రాస్తున్నది. నిజమైన శాంతి స్థాపనకై అంతర్జాతీయ సంస్థ ఏ విధంగా ఏర్పడి మెలగవలెనో దిఙ్మాత్రంగా సూచిస్తూ లోకానికి వెల్లడించవలెననే ఊహ మహాత్మునికి చాలా కాలంనుంచీ ఉంది. సాన్‌ఫ్రాన్సిస్కో సభకు ప్రజాప్రతినిధులను పంపించవలెనన్న అభీష్టాన్ని ప్రభుత్వంవారు పూర్తిగా పెడచెవినిబెట్టడంవల్ల గాంధీజీ మనస్సు కలకబారింది. గాంధీజీ వ్రాస్తున్న ఈ చరిత్రాత్మకం కాదగిన ప్రకటన ద్వారా ప్రపంచం భారతవాణి ఆలకించ గలుగుతుందని ఫ్రీ ప్రెస్ జర్నల్ వ్రాస్తున్నది.

రెండుఖండాలుగా జర్మనీ విభజన

చెక్ సరిహద్దులో అమెరికన్ తృతీయ సైన్యం చేరిక

జనరల్ హాడ్జెస్, సింప్సన్ సేనల కలయిక: ఉత్తరహాలెండు పూర్తిగా శత్రువిముక్తం

న్యూయార్కు, ఏప్రిల్ 16: జనరల్ పాటన్ తృతీయసైన్యం జర్మనీని రెండు ఖండాలుగా విభజించి వేసిందనీ, ప్రస్తుతం చెకోస్లోవాకియా సరిహద్దులో సమాయత్తమై వున్నదనీ న్యూయార్క్ రేడియో ఈరోజు ఉదయం ప్రకటించింది.

జనరల్ పాటన్ సేనలు రష్యన్ శ్రేణులకు ప్రస్తుతం 96 మైళ్ల దూరంలో వున్నవనీ, డ్రెస్డెన్ 30 మైళ్ళలో వున్నవనికూడా ఈ రేడియో ప్రకటనవల్లనే తెలుస్తున్నది.

చెకోస్లోవాకియా రాజధానిఅయిన ప్రాగ్ నగరంపైకిగాని, పిల్సెన్‌నగరం పైకి గాని, స్కోడా ఆయుధ కర్మాగారాలపైకిగాని జనరల్ పాటన్ సేనలు ఇక విజృంభించవచ్చు.

అమెరికను ప్రథమసైన్య అగ్రభాగాలు రాత్రి 10 మైళ్లు పురోగమించి లీప్జిగ్ నగరానికి తూర్పుగా 15 మైళ్ల దూరం చేరినవి. మరికొన్ని మిత్రసేనలు ఇదే నగరానికి నాల్గున్నర మైళ్ల బాపులోకి చేరి ... కలిగినవి. ... నగరానికి 10 మైళ్లలోకి చేరింది.

చెక్ సరిహద్దుకు 8 మైళ్లకు ఇక్కడ ... అనుపట్టణం మిత్ర ... దళానికి వశపడింది. ఏమంత ఎన్నదగిన శత్రు ప్రతిఘటన కనబడలేదు.

పశ్చిమరంగంలో ద్వితీయసైన్య ప్రాంతంలో సాగుతున్న ప్రతిఘటనను బట్టి చూస్తే,—తూర్పుదిశ రష్యనుల సమ్మెట పోట్లు లేనిపక్షంలో జర్మన్ సైన్యం మరి కొంతకాలం పోరాడవచ్చునని తోస్తున్నట్లు రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు. రెండు మిత్రబాంకు బలాలు ... నదీతీర స్థావరాలపైగా విజృంభిస్తున్నవి. ఓటిలో కొన్ని అగ్రదళాలు హాంబర్గ రేవుకు 40 మైళ్లలో వున్నవి.

... ఇప్పటికీ తీవ్ర యుద్ధం జరుగుతున్నది. బ్రెమెన్‌కు పశ్చి...

ఆ విధంగా ... తప్పదు. బెర్లిన్ జర్మనుల చేతులలోనే ఉంటుంది. వియన్నా జర్మనీవశమే అవుతుంది. యూరపు తప్పక ఆయిపోను. మీ స్త్రీలను-మీ శిశువులను మీ జాతిని భవిష్యత్తులో నిలవబెట్టుకోడానికి మీరు అందరూ ఏకము అయి ప్రమాణము ...

'అమెరికన్ మంత్రి వర్గం ఇప్పట్లో మారదు'

ట్రూమన్ అంతరంగికులు

వాషింగ్టన్, ఏప్రిలు 14: అధ్యక్షుడు ట్రూమన్ అంతరంగికుల బృందంలో రూజ్వెల్టు సన్నిహితులు ఉండర నిపిస్తున్నది. ఈబృందం మంత్రివర్గానికి వెలుపలది. ఏప్రిలు 25న శాన్ ఫ్రాన్సిస్కోలో ప్రారంభం కానున్న సంయుక్త జాతుల సమావేశ సందర్భంలో అమెరికా కార్యక్రమానికి భంగం కలగకూడదని మంత్రివర్గం మటుకు ఇప్పట్లో మార్పులు చేర్పులు లేకుండా ఇలాగే వుంటుందనుకోవచ్చును. రూజ్వెల్టు సలహాదార్లలో ఒకడు హారీ హాప్కిన్స్‌కు సలహాదారుగా ట్రూమన్ హయాంలో కూడా వుండాలని లేదు. ఇతనికి ... ఫ్లిన్ ... వచ్చును. ఇతని వయస్సు 37. ...

... బైర్న్స్ ఒక్కడికి మాత్రమే ... దంలో కల్గా కొత్త అధ్యక్షునిమీద పలుకుబడి వుండేలాగున్నది. బార్నెగుట్ అంటే ట్రూమన్‌కి అభిమానం. ఉంటే ఇతడున్నూ అంతరంగికుడుగా ఉండవచ్చును.

మొలటోవ్ ట్రూమన్‌ను చూస్తాడు

లండన్, ఏప్రిల్ 16: రష్యా విదేశాంగ మంత్రి మొలటోవ్ ... ట్రూమన్‌ను ... తెలిసింది. రష్యా ... సమావేశం ... మొలటోవ్ మాస్కోలో లేకుండాపోవటంవల్ల ఇబ్బందులున్నా ఈపరిస్థితిలో ఆహ్వానం అంగీకరించవలెనని క్రెమ్లిన్ ... తెలుస్తున్నది.

మొలటోవ్ రాకకు అర్థం

బ్రిటన్ అధికారం చెలాయిస్తుందని మార్షల్ స్టాలిన్ అనుమానం?

లండను, ఏప్రిలు 16: ... ప్రపంచ ... సమావేశంలో బ్రిటిషు ప్రభుత్వం అధికారం చెలాయించే అవకాశం వున్నదని ... శాన్‌ఫ్రాన్సిస్కోకు స్టాలిన్ ... ఇక్కడ అంటున్నారు.

... ప్రభుత్వ కొత్త నిర్ణయం సహాయకరంగా పరిణమించవచ్చు.

మాస్కో, ఏప్రిల్ 16: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి రష్యాతరపున మొలటోవ్‌ను తోడు కునెటావ్సను లారెంటీవ్‌ను ప్రతినిధులుగా నియమించినట్లు మాస్కో రేడియోవల్ల వినవస్తున్నది.

భారతసమస్యా పరిష్కారానికి అవకాశం

బ్రిటిష్ పత్రిక సూచన

లండన్, ఏప్రిల్ 16: ...

భారతపత్రికా ప్రతినిధులు

బొంబాయి, ఏప్రిల్ 17: శాన్ ఫ్రాన్సిస్కోలో జరుగు వివిధదేశాల సభను భారతీయ పత్రికల తరఫున రిపోర్టుచేయు ...

భారతీయ విలేఖరులకు సౌకర్యాలు తప్పు

న్యూయార్కు, ఏప్రిల్ 16: ...

నాగపూరు నాయకుల విడుదల

నాగపూరు, ఏప్రిల్ 16: ...

సంతానం తప్పక కలుగును



మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజాలు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక 'ప్రెగ్నాల్' సీసాలో 7 మాత్రాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

అర్డర్లను యీాదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 84, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

గంటలపంచాంగం

పార్థివ సం॥ నిజచైత్ర శు॥ షష్ఠి
1945 సం॥ఏప్రెల్ 18 బుధవారం
ఘ॥ 7-13 ఉత్తర 6-26 ఆర్ద్ర
ప 1-18 వర్జ్యం రా 1-25 ను 3-21 కు.
శు॥ అష్టమి ఏప్రెల్ 19 గురువారం
ఘ॥ అష్ట 6-2 పున ప 1-28 వర్జ్యం
రా 9-42 ను 11-21 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ నిజచైత్ర శు॥ షష్ఠి
బుధవారము

రూజ్వెల్టు వాణికి ప్రతిధ్వని

రూజ్వెల్టు అకాలమరణం వల్ల అమెరికా ప్రభుత్వపు యుద్ధ విధానంలో మార్పు కలుగుతుందని గానీ, మిత్రమండలియొక్క ఐకమత్యానికి భంగమేర్పడుతుందని గానీ అక్షరాజ్యాలవారు ఆశించిన పక్షంలో, అమెరికా నూతనాధ్యక్షులు ట్రుమన్‌గారు అమెరికా కాంగ్రెసు సభలో చేసిన ప్రసంగం అట్టివారికి ఆశాభంగం కలిగించి తీరుతుంది. తమ శత్రువులు బేషరతుగా లొంగిపొయ్యేవరకు అమెరికావారు ఆయుధాలు కిందపెట్టరనిన్నీ, యుద్ధం కడముట్టేవరకూ మిత్రరాజ్యాల సమర వ్యూహం నిరాటంకంగా కొనసాగటం నిశ్చయమనిన్నీ ట్రుమన్‌గారు స్పష్టపరిచారు. "ఇప్పటికి జరిగినదేకాదు. ఇకముందు కూడా తీవ్రమైన సంగ్రామాన్ని మనం ఎదుర్కొనవలసివున్నాము. సంపూర్ణవిజయం సాధించాలంటే సమధికమైన త్యాగం చెయ్యవలసివుటుంది. అందుచేత తెలిసి తెలిసి, అమెరికా అసంపూర్ణమైన విజయానికి అంగీకరించదు. తాత్కాలికమైన విరామంకోసం బేరమాడినట్టయితే, మరొకతూరి యావత్ప్రపంచంయొక్క శాంతి భద్రతలకు భంగం ఏర్పడటం తథ్యము." ట్రుమన్‌గారాడిన పై మాటలు దివంగతుడైన రూజ్వెల్టు అధ్యక్షుని వాణికి ప్రతిధ్వనిగా వినిపించడంలో ఆశ్చర్యంలేదు. రూజ్వెల్టు అధ్యక్షుడు మరణించటానికి ముందురాత్రి ఒక వుపన్యాసం వ్రాసివుంచెను. దానిని ప్రకటించటానికి పూర్వమే ఆతడు విగతజీవుడైనాడు. 'మూడవ ప్రపంచ సంగ్రామాన్ని నివారించేందుకు అమెరికావారు కృతనిశ్చయులై వున్నారు.' అని రూజువెల్టు ఆ ఉపన్యాసంలో ప్రకటించినాడు. ఇదే దీక్షను, ఇదే దృఢసంకల్పాన్ని, ఇదే పట్టుదలను నూతనాధ్యక్షులు ట్రుమన్‌గారు కూడా వెల్లడించడం మిత్రరాజ్యానుకూలురైన ప్రజలందరకూ ముదావహంగా వుండటం సహజము.

ప్రపంచంయొక్క శాంతి, భద్రతలను కాపాడేటందుకున్నూ, భవిష్యత్సంగ్రామాలను వారించేటందుకున్నూ ప్రధాన మిత్రరాజ్యాలు వహించవలసిన బాధ్యతలను గురించి పూర్వాధ్యక్షుడు రూజ్వెల్టూ, నూతనాధ్యక్షుడు ట్రుమన్‌గారు శ్లాఘయులు కూడా ముచ్చటించారు. "ఎక్కువ అధికారం చేతులో వుంచుకునేవారు ఎక్కువ బాధ్యతలు వహించవలసివుటారు. అమెరికావారు తమ బాధ్యతలను తప్పించుకొనజూడరు ...... వఠే లం మన శత్రువులను జయించి నంత మాత్రాన ప్రయోజనం లేదు. ఈ ఘోరమారణ కర్మకు కారణభూతమైన సందేహాన్ని, భయాన్ని, అజ్ఞానాన్ని, అత్యాశనూ జయించేందుకు మనశాయశక్తులా ప్రయత్నించాలి" అని రూజ్వెల్టు తన ప్రసంగంలో మహోన్నతమైన ఆదర్శాన్ని ప్రతిష్ఠించినాడు. నూతనాధ్యక్షుడు ట్రుమన్‌గారుకూడా ఇంచుమించు ఇదే భావాలను ఈ క్రిందిమాటలలో వెల్లడించినాడు: "ప్రపంచంలో మంచి చేయటానికి అమెరికా దేశం నేడొక ప్రబలమైన రాజ్యంగా ఏర్పడివున్నది. మనం సాధించిన ఈ ప్రపంచ నాయకత్వం కేవలం మన సైనికబలంమీదనూ, నౌకాబలం మీదనూ ఆధారపడిందికాదు. ఇతర దేశాలతో పరస్పర సహాయంతో జీవించేందుకు మనం నేర్చుకోవాలి;" అ: టూ. యుద్ధనిర్వాహణలోనేగాక, శాంతి పోషణలో కూడా అమెరికాయొక్క ప్రాముఖ్యాన్నీ, బాధ్యతలనూ ట్రుమన్‌గా రంగీకరిస్తున్నారు. ఇంతేకాదు. శాంతిసంరక్షణ విషయంలో, పెద్దరాజ్యాలకు బాధ్యతలున్నప్పటికీ, చిన్న పెద్ద రాజ్యాలన్నింటి మీదనూ ఈ బాధ్యత సమంగావున్నదనిన్నీ, పెద్దరాజ్యాలయొక్క బాధ్యత ప్రపంచ ప్రజలను సేవించడంలోనే గాని, వారిపై అధికారం చలాయించడంలో లేదనే ట్రుమన్‌గారు విస్పష్టంగా చెప్పారు. భావౌన్నత్యంలో ట్రుమన్ రూజ్వెల్టుకు ఏమాత్రం తీసిపోడని ఈ మాటలవల్ల రుజువౌతున్నది. కానీ, ఈ భావబంధురతగానీ, ఈ పదవిజృంభణంగానీ కార్యరంగంలో కనిపిస్తుందా లేక, క్రియవరకూ రాకుండా కరిగి, కనుమరిగిపోతుందా?

ట్రుమన్‌గారి ప్రసంగం ఎంతటి మహోదార సమన్వితంగా కనుపించినప్పటికీ, ఇండియా మొదలయిన పరాధీన దేశాలను గురించి అమెరికా అవలంబించదలచిన విధాన మేదో స్పష్టంగా గ్రహించ దగిన వాక్య మొక్కటి కూడా అందులో లేదు. ప్రపంచం యొక్క భవితవ్యాన్నంతటినీ సాన్ ఫ్రాన్‌సిస్కోలో నిర్ణయించబోతున్నామని ప్రకటించేటప్పుడు మిత్రరాజ్య నాయకులు నలభైకోట్ల ప్రజలయొక్క భవిష్యత్తును గురించి ఒక్క ముక్క అయినా చెప్పక పోవటం ఏ పాటి వివేకం? రూజ్వెల్టుగారి ప్రసంగంపైన వ్యాఖ్యానిస్తూ శ్రీ భూలాభాయి దేశాయిగారు నిన్న లాహోరులో ఇట్లా అన్నారు. "స్వాతంత్ర్యం పేరిట, స్వాతంత్ర్యం కొరకు పోరాడవలసి వచ్చిన పరాధీన జాతులు యుద్ధానంతరం కూడా అస్వతంత్రంగా వుండేట్టయితే ఈ యుద్ధం నిరుపయోగంగా జరిగినట్టు భావించవచ్చు. రూజ్వెల్టు మాటలకు ఏదైనా అర్థముండినయెడల, వాటి అర్థం ఇంత కంటే వేరుకాదు!" భారతీయులు మొదలయిన ఆసియా ఖండ జాతులకు స్వాతంత్ర్యం అమరని పక్షంలో ఈ యుద్ధ మిప్పటికి సాంతమైనా, మరొక మహాయుద్ధానికి ఇదినాంది ప్రస్తావన గాక తప్పదని మిత్రరాజ్యాంగ వేత్తలు ఎంత త్వరలో గ్రహిస్తే అంత మంచిది.

అసఫాలీగారికి హృద్రోగం?

న్యూఢిల్లీ, ఏప్రెల్ 16: ఇటీవల పంజాబునందలి సుకురాప్‌పూరుగుకు బదిలీ చేయబడిన అసఫాలీగారు హృద్రోగంవల్ల బాధపడుతున్నట్లు అనుకొనుచున్నారు. ... (యు. ప్రె.)

"స్వరాజ్య పోరాటంలో అందరం సమానులం" —పి. సి. జోషి.

ట్రూమన్ ప్రసంగం

1 వ పేజీ తరువాయి

కాయన అమెరికా దేశములో బహుకాలము నుంచీ ఒకానొక సాంఘిక వ్యవస్థను మనకు అనుగుణ్యము అయినదానిని సృష్టించేయడానికి ఎంతో పాటుపడ్డాము. ప్రజలందరూ అన్నిటికి సమానభాగస్వాములవలె నీతిగా తాన్ని అనుభవించడానికి బ్రహ్మాండమయిన ప్రయత్నము చేసినాము. సామాన్యజనుల నీతిగతులను చక్కచేయడానికి చేసే అన్ని ప్రయత్నాలలో ఏలోటున్నా లేకుండా చేయవలెను. కష్టకాలములలో అందరూ నిర్భయపోయే పనులన్నీ చేయగలుగుతూ ఉంటాము. భవిష్యత్తు విషయములో మనకేవిధమయిన భయమున్నూ లేదు.

మహా భయంకర యుద్ధరంగాలలో మనము జయించినాము. స్వాతంత్ర్యములలో కూడా అదంతటి దీక్షతో మనము పని సాగించగలము. మన అమెరికా పద్ధతిలో జీవితాన్ని నడపడానికి ఏమాత్రమున్నూ వెనుతీయము.

ఈనాడు మన స్వాతంత్ర్యముకోసము మన మిత్రులతో మాదిరిగా ఆత్మరక్షణముకోసము రెంటికోసమూ వ్యయము చేస్తున్నాము. మన సహజ పటుత్వముతో సమస్తజాతుల మోక్షము కోసమున్నూ సాయపడుతున్నాము. దాస్యబంధాలు క్రమముగా తెగిపోయి స్వాతంత్ర్యము ఏర్పడుతూ ఉంది.

సత్వర విజయప్రాప్తికి అందరమూ ప్రార్థిస్తున్నాము. ఆలస్యము అయినకొద్దీ కష్టము యెక్కువ అవుతూఉంది. హిట్లరు అంత్యదినాలను మనసేనలు చూడబోతూ ఉన్నవి. టోకియో పట్టణాన్ని మన బాంబులు ఆవరించబోతూ ఉన్నవి. మిత్రమండలి వారి సామర్థ్యము లోకవిదితము కాబోతూఉంది. మనము మన యుద్ధ కార్యక్రమాన్ని మన నాయకులు అడ్మిరల్ లీ - జనరల్ మార్షల్ - అడ్మిరల్ కింగ్ - జనరల్ ఆర్నాల్డు - మొదలయినవారు చెప్పినట్లు నడిపించబోతున్నాము.

ఈ పద్ధతిలో ఏమాత్రము మార్పున్నూ రాదని లోకము అంతా గుర్తించవలెను అని నా అభిప్రాయము. మనకోసము పోరాడిన వారిని అమెరికా ఎంతమాత్రమూ మరచిపోదు. వారి స్వార్థత్యాగము వల్లనే ఈనాడు ప్రపంచము నిలిచి ఉంది. వారు రాధిగముగా సార్థ త్యాగము చేయడమునుంచే మెల్లగా అయినప్పటికిన్నీ జగత్తు అంతట స్వాతంత్ర్య స్థాపనకు మార్గాలు ఏర్పడుతున్నవి.

ప్రజలు శాశ్వతశాంతిని అభిలషిస్తున్నారు. ఏది యేమైనప్పటికిన్నీ ధర్మమే జయిస్తుంది. ధర్మబద్ధము కాకపోతే శాంతి సుస్థిరముగా ఉండదనే అందరికీ తెలుసును. ఇది మన పాత అనుభవము.

నిరాశచెందిన ప్రజలు కొంతమంది యుద్ధాలు యెప్పుడూ వస్తవని అంటూ ఉంటారు. యుద్ధాలు అవసరము నిజమే అంటూ ఉంటారు. అట్లా అనుకొనే వారికి మనము ఏమీ చెప్పలేము ఒప్పించలేము.

మహాభయంకర సమయాలలోనూ కూడా ఈ యుద్ధములో మనము ఆశాజ్యోతితో ముందుకు సాగించాము. ఆ ఆశాజ్యోతే మనకు ఆయుధము అయింది. అదే దాస్య మోచనానికి హేతువున్నూ అయింది. మన శత్రువులమీద లోకానికి నమ్మకము లేకపోయింది. ఆశ లేకపోయింది. ఆశ ఒక్కటే స్వాతంత్ర్యాన్ని నిరోధించడానికి చాలదు. శాంతిస్థాపకులయిన యితరులతో మనము కలసి పనిచేయడమున్నూ అత్యంతావశ్యకము. శాంతికోరే దేశాలన్నీ ఏకముకాకపోయేట్లయితే శత్రుసంహారము సాధ్యము కాదు. అందరమూ ఏకము అయినందువల్లనే శత్రువును జయించగలిగినాము. వారికందరికి సాయమూ సహకారమూ లేకపోయేట్లయితే ఎంతటి సమర్థులయినా ఒంటరిగా ఏదీ నడిపించలేడు. అందరి మంచికోసమున్నూ ప్రతి ఒక్కరున్నూ వారి వారి విధ్యుక్తాన్ని నెరవేర్చవలెను.

సంయుక్తజాతుల సంస్థలను సుస్థిరములు చేయడానికి ఏవిధమయిన జాతిమత కుల భేదాలున్నూ లేకుండా తోడుపడవలెనని నేను విజ్ఞాపనను చేస్తున్నాను. కాంగ్రెసు సభ్యులయిన మీకు అందరికిన్నీ నా విషయము తెలుసును. మీ అందరిసాయముతో సహకారముతో నేను నా పనిని నిర్వహించగలుగుతాను. దైవసహాయముతోనూ మీ సహకారముతోనూ సుఖసంపన్నమయిన నూతన జగన్నిర్మాణానికి మార్గము పట్టగలమని అనుకొంటున్నాను.

జగత్తునంతా ఆక్రమించుకొందామనే ఆశాపరుల సంపదని సంహారము చేయడానికి మీ అందరినీ పమ్ముతున్నాను.

తరతరాలూ మన యువకులను త్యాగం చేయడాలను, శత్రుతకోసము జగత్కళ్యాము కోసము వివిధజాతుల విభేదాలను తొలగించి వేయవలెను. అందుకు హేతు నిబద్ధమయిన పద్ధతిని కనిపెట్టవలెను. జగదభివృద్ధికి అమెరికా అత్యంతమూ సాయము చేయవలెను. రూజ్‌వెల్టు నమ్మినట్లుగా ప్రజలందరనూ నమ్మవలెను. మనకు అమెరికన్‌లక్ష్యములను ఏమాత్రమున్నూ మనము విడనాడరాదు. అమెరికా ప్రపంచశాంతికిన్నీ అభివృద్ధికిన్నీ పురోగామి కాగలదు.

ఈ సమయములో నాకు ఒక కోర్కె ఉంది. ఆపరాల్పరుణ్ణి సాలమన్ మాటలతో ప్రార్థిస్తాను.

"నీ ప్రజల మంచిచెడులను తెలుసుకొని నీ సేవకుడు న్యాయపథాన ప్రవర్తించడానికి తగినశక్తిని ప్రసాదించవలసినది."

నాకోర్కె ఏమిటంటే నేను ఆ భగవంతుణ్ణి ఈ ప్రజలను ఒక్కమాదిరి శ్రద్ధాభక్తులతో సేవించవలెను. ఇది కొనసాగవలెనని నా సంకల్పము.

గుంటూరుజిల్లా రైతుమహాసభలో ఉపన్యాసాలు

తెనాలి, ఏప్రెలు 15: తెనాలికి సమీపమున కైవల్యాశ్రమం వద్ద ప్రత్యేకముగా వేయబడిన పందిళ్లలో 7 వ గుంటూరు జిల్లా రైతుమహాసభ యీ మధ్యాహ్నం 2 గం. ప్రారంభమైనది. 4 గం. వరకు ప్రతినిధుల సమావేశం జరిగినది. సాయంత్రం 5 గం. శ్రీ భావినారాయణరెడ్డి (నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ కార్యదర్శులు) గారు రైతు జండాను ఎగురవేస్తూ యిది కమ్యూనిష్టు పార్టీ జండాగాదు. జాతీయోద్యమం బలహీనం కాకుండా రైతు కష్టాలను తీర్చే నిమిత్తం ఈ జండాను స్థాపిస్తున్నాం. యీ జండాగాని రైతుసంఘాలుగాని కాంగ్రెసునకు పోటీమాత్రముకాదన్నారు. తరువాత స్త్రీలు వైజ్ఞానిక దళంవారు పాటలు పాడారు.

కోరాపిచిన అమ్మయ్యగారు స్వాగతం చెప్పిన తర్వాత అఖిలభారత కమ్యూనిష్టు పార్టీ కార్యదర్శి జోషిగారు సభను ప్రారంభిస్తూ ఇంగ్లీషులో ఉపన్యసించారు. పెచ్చులపల్లి సుందరయ్యగారు తెలుగులో చెప్పారు. అఖిలభారత రైతు మహాసభ పక్షమున అనేక శాఖలు పని చేస్తున్నవి. దానిలో బెంగాలు ఆంధ్ర రాష్ట్రాల రైతు సంఘాలు ప్రథమ స్థానం ఆక్రమించిన వన్నారు.

ఆంధ్రరైతు సంఘంచేసిన సేవను గణించి యిలా చెప్పారు.

నేను బెజవాడకు వచ్చినప్పుడు మనం రైతులకొరకు కూలీలకొరకు నూతనకార్యక్రమం ప్రారంభించి పనిచేస్తామని కాంగ్రెసువారికి విజ్ఞప్తి చేశాను. కాంగ్రెసువారు నావిజ్ఞప్తిని త్రోసివేసినారు. విచ్ఛిన్నకారకులు కొందరు కాశేశ్వరరావు రంగా మొదలగువారు రైతు సంఘాలలో చీలికలు కలుగజేసి పోటీ రైతుసంఘాలను నిర్మించి ద్రోహము చేయుచున్నారు. కాంగ్రెసువారు గ్రామాలలోనికివెళ్లి ప్రజలతో పనిచేయుట మాని వేసినారు. ప్రస్తుతం ప్రజలలోనికివెళ్లి దైనందినముగా ప్రజల కష్టాలను తీర్చేవారు కమ్యూనిష్టులు మాత్రమే. కమ్యూనిష్టులకు నీతి నియమాలులేవని రంగా కాశేశ్వరరావు గార్లు పచ్చి అబద్ధాలను మాట్లాడుతున్నారు. పూర్వం కాంగ్రెసువారు స్త్రీలను స్వాతంత్ర్యోద్యమంలోనికి తీసుకువచ్చినప్పుడు జస్టిసుపార్టీవారు నిందించినట్లే నేడు కమ్యూనిష్టుపార్టీ ప్రచారముగావించు స్త్రీలను కాంగ్రెసువారు నిందించుట శోచనీయము. కమ్యూనిష్టుపార్టీ ప్రజల సేవచేస్తున్నది. దానిని వ్యతిరేకించువారు రాజకీయంగా విమర్శిస్తే గౌరవించేవారము. తప్పులను చూపిస్తే దిద్దుకుంటాము. కాంగ్రెసువారు నిర్మాణ కార్యక్రమమని అంటున్నారేగాని / ఏ మాత్రమూ వారు చేయలేదు. కమ్యూనిష్టులు గవర్నమెంటునుండి డబ్బు తీసుకుంటున్నారని పచ్చి అబద్ధం చెబుతున్నారు. ఎందరు కమ్యూనిష్టులు పార్టీకొరకు తమ తమ ఆస్తులను యిచ్చిరో వీరికి తెలియడంలేదు. వీరిని గురించి ఘట్టిగా అనరాదుగాని. కాంగ్రెసు వారు ఎంతమంది తమ ఆస్తులనిచ్చిరి? ప్రజలలోనికి వెళ్లి పనిచేయడం మానివేసి పనిచేయు కమ్యూనిష్టులను నిందించడం కడు శోచనీయం.

ఒకరిని మరి ఒకరు నిందించుకుంటె భారత స్వాతంత్ర్యం కుంటుబడుతుంది. మనం అందరం కలసి పనిచేస్తాం అని పదే పదే, వారిని కోరాము. ఎన్నిపర్యాయములు వారివద్దకు వెళ్లినా ప్రయోజనం లేదు. కాంగ్రెసువారి పంథా తప్పని మీ వంతా అసహ్యించుకుంటేనే గాని వారి తత్వం మారదు. ఆ శక్తి మీకున్నది.

రంగా కాశేశ్వరరావుగార్లు రైతు కూలి రాజ్యం కోసం పనిచేయడం లేదు. కమ్యూనిష్టులను ఎదుర్కొనుటకై వారు పని చేస్తున్నారు. కాంగ్రెసు పేరుతో దొంగ మార్కెట్టులలో ఎక్కువ లాభాలను పొందుతున్నారు. కమ్యూనిష్టులను గురించి రంగా కాశేశ్వరరావుగారలు గాంధిమహాత్మునికి లేనిపోని పచ్చి అబద్ధాలు చెబితే గాంధిగారు అవన్ని మీరె తేల్చుకొండి అన్నారు. గాంధిగారి పేరు చెప్పుకొని వుపయోగించుకొనుచున్నారు.

దేశస్వాతంత్ర్యంలో అందరము సమానులము, ఫలితం మీరు నిర్ణయించాలి. మా కార్యక్రమం రంగా కాశేశ్వరరావు గార్ల కార్యక్రమం రైతులు మీముందు పెడతాం. మీరు ఏది మంచిదని తేలిస్తే అది అందరంకలిసి పనిచేయుటకు వప్పుకుందాం.

తరువాత తాడూరు చంద్రసేను శింగుగారు, పుచ్చలపల్లి సుందరయ్య మాకినేని బసవపున్నయ్య సుక్కొమల సావభూషణం పచిలాల గోపాలకృష్ణయ్య, కొల్లా వెంకయ్యగార్లు రైతు సమస్యలను గురించిమాటలాడిరి. కష్టజీవి బుర్రకథ, మహిళాదళం వారి సమిష్టి గానం ముందడుగుఅను నాటక ప్రదర్శనం గావింపబడెను. మర్నాడు దుక్కిపోటి లేదితర ప్రదర్శనాలు జరిగినవి. వ్యవసాయ వస్తుప్రదర్శనం చేసనూనె, ఎరువుల ప్రదర్శనం సోవియట్ చిత్ర ప్రదర్శనం, భారతనాయకుల చిత్రప్రదర్శనం మొదలగు ప్రదర్శనములు గావింపబడెను. ముఖద్వారంమీద హనుమంతరెడ్డి (పల్నాడు) గారి పేరు చెక్కబడెను. మిగతా ద్వారాలు దండు నారాయణరాజు కె. యన్. గుప్త, కామ్రేడ్ సూర్యనారాయణగార్ల పేర్లు చెక్కబడెను. వేలకొలది ప్రజలు తండోపతండాలుగా సభకు వచ్చారు.

లక్ష్మీకాంతంహత్యకేసు

రామన్న సాక్ష్యం

చెన్నపురి, ఏప్రిల్ 17: లక్ష్మీకాంతం హత్యకేసు సెషన్సు విచారణలో ఇవాళ ప్రాసిక్యూషను సాక్షిగా రామన్న సాక్ష్యం ఇచ్చాడు.

నేను తిరుచునాపల్లి జిల్లా ముసిరి తాలూకా వాస్తవ్యుణ్ణి. 1935 సం॥లో మొదట పట్నం వచ్చి వెళ్లిపోయి 1940లో మళ్ళీ వచ్చా. 1942 లో రాంరహీం పిక్చరుకు సంభాషణలు వ్రాస్తున్నా. నేను సినిమాకు కథలు వ్రాసేవాణ్ని. త్యాగరాజభాగవతరు, కృష్ణన్, శ్రీరాములునాయుడు, ఆర్యవీరశివన్‌లను ఎరుగుదు. రాం రహీంకథ వ్రాస్తూండగానూ శివన్ పరిచయం కలిగింది. నేను తర్వాత పరసువాకంలో 1944 మే 7 వ తేదీన ప్రవేశించాను. అది ఒక మిత్రుని ఇల్లు. అతను పేరు మణి. ఇప్పుడు అక్కడే ఉంటున్నా. మా ఇంటికి శివన్ రాంరహీంకథ వ్రాస్తూండగా వచ్చాడు. లక్ష్మీకాంతం జీవితంకథను నన్ను వ్రాయమని శివన్ అడిగాడు. లక్ష్మీకాంతం దగ్గిరకు మే ఆఖరులో నన్ను తీసుకువెళ్లాడు. జీవితచరిత్ర వ్రాయటానికి నేను ఒప్పుకున్నాను.

లక్ష్మీకాంతం చేతిలో సినిమాతూదు ఉన్నదని నాకుతెలుసు. హిందూనేసన్ పత్రిక వచ్చాక ఏజెన్సీ ఇస్తానని శివన్‌కు ఇవ్వలేదట. అందువల్ల అదివరకు లక్ష్మీకాంతానికి స్నేహంగా ఉంటూన్న శివన్ విరోధిఅయ్యాడు. నేను సినిమాతూదుకు చేసిన సహాయం అంతా మరిచిపోయి, కృతఘ్నుడయ్యాడు. అతను నమ్మదగినవాడు కాడుఅని శివన్ లక్ష్మీకాంతాన్ని గూర్చి చెప్పాడు. హిందూనేసన్ పత్రిక ఆరంభించాక ఇదిజరిగింది. సరియైన తేదీ ఏమో చెప్పలేను.

లక్ష్మీకాంతం చాలా సంపాదించాడు. ఇల్లు కొనుక్కున్నాడు. నాకేమీ చెయ్యలేదు. నన్ను ఇతరు లందరి మాదిరిగానే అనుకుంటున్నాడు కాబోలు. నేనెవరో తెలుసుకొనేట్టు చేస్తాలే అని శివన్ నాతో అన్నాడు. దీపావళి వెళ్లిన మర్నాడు శివన్ నన్ను కలుసుకున్నాడు. దీపావళి (అక్టో-15) కి గూడా నాకేమీ బహుమతి ఇచ్చాడు కాదు చూశావా అన్నాడు. అతని దగ్గిర 16 గుళ్ల పిస్తోలు ఉన్నదని చెప్పుకుంటున్నాడు.

అది ఉపయోగిస్తే నాపస చూస్తాడు. అని గూడా చెప్పాడు. 8 వ తేదీన 9 గంటలకు నేను ఇల్లు బయలుదేరి యంగ్ ఇండియా పిక్చర్సుకువెళ్లా. 11 గంటలకు తిరిగి వచ్చా. అప్పుడు నా మిత్రుని భార్య జయగౌరి "పది నిముషాల క్రితం శివన్ నిన్ను వెదుక్కుంటూ వచ్చాడు. వెళ్లిపోయాడు అని చెప్పింది. సాయంత్రం 4½ గంటలకు శివన్ 'రామన్నా, రామన్నా' అనుకుంటూ వచ్చాడు. (క్రీకుకు) నన్ను చూసి నీ చెయ్యి ఇల్లా ఇయ్యి అన్నాడు. అతన్ని చూస్తే చాలా భీకరంగా కనపిస్తున్నారు.

'నేను ముగించేశా' అన్నాడు. ఎవరిని అన్నా. 'లక్ష్మీకాంతాన్ని పూర్తి చేశా' అని అతను బదులు చెప్పాడు.

కోర్టువారు: నేను లక్ష్మీకాంతాన్ని ముగించేశాను అని అంటే యెవరు అని యెందుకు అడిగావు?

సాక్షి: అడిగాను యెవరని అడిగితే మనవాళ్లు ఇద్దరు 'పొడి పసింగళ' (అప్రధానులు) అని అన్నాడు. ఎక్కడ అన్నా. నర్గుణం యింటినుంచి మరాచ్ఛ వీధిమీదుగా వస్తూంటే పొట్టకింద మంచి పోటు తగిలింది. మరి రెండు మూడు పోట్లుకూడా ఇచ్చాం. తెల్లారే సరికి 'గోవిందా' అన్నాడు. అని శివన్ అనాని. ఉ. నేనప్పుడు బసేసరికి ఉగ్గాళ్ళు సంతుష్ట పక్కన్యా. 'నువ్వు ఎంతపనిచేశావు' నిన్ను ఉరితీసేస్తారు' అన్నా. "ఆ-మరేం పరవాలేదు. లక్ష్మీకాంతం క్రిమినల్ పోలీసువాళ్లకూడా అతనిసంగతి పట్టించుకోరు. అయినా నాచేతుల్లో నేను చెయ్యలేదు. భాగవతరు, శ్రీరాములునాయుడు, కృష్ణన్ అంతా కలిసి చేశారు. కేసు బెట్టినపుడు అంటూపస్తే వాళ్ల పలుకుబడినంతా ఉపయోగించి సైస్రాయిదాకా గూడాపోతారు. నేనిప్పుడే భాగవతరును, నాయుణ్ణి చూసివస్తున్నా. అని శివన్ అన్నాడు. మా మేడమీద ఈ సంభాషణ అంతా జరిగింది. సిగరెట్ పుచ్చుకో అన్నాడు. హుంవద్దు అన్నా. అని ప్పమొదలివీధిలో ఉన్న లేడిమోకంపెనీకి పద అన్నాడు. 'పరేనని' నేను వంటపోయా. శివన్ అక్కడ ఫోనుమీద మాట్లాడుతూ" పొట్టకింద మంచి పోటు లేగిలిందు. తెల్లవారేసరికి అతను ఉండడు. అని యెవరితోనో చెప్పాడు. అప్పుడు సాయంత్రం 5-30, 6 గంటలవుతుంది. మర్నాడు నేను మణికి ఉత్తరం వ్రాశా. ఆ ఉత్తరం తను వ్రాసిందేనని ఆ ఉత్తరాన్ని సాక్షిగు గ్రంచాడు[నేను ఉత్తరం వ్రాస్తున్నాన్నన్నా. నువ్వుగూడా ఏమన్నా వ్రాస్తావా అని జయగౌరిని అడిగా. ఆవిడగూడా ఒక ఉత్తరం వ్రాసింది. రెండూ ఆ కవరులో పెట్టి టపాలులో నేనే వేశా.

ఆ ఉత్తరంలో లక్ష్మీకాంతాన్ని పొడిచారనీ, ఇది దుష్పాంగత్య ఫలితమనీ రామన్న. జయగౌరి భర్త మణి సేలం వ్రాశారని రాజమన్నారుగారు చదివారు. రెండో ఉత్తరం భార్య భర్తకువ్రాసిన ఉత్తరమనీ, అందులో అంతకుమించి విశేషంలేదనీ, అందువల్ల అది చదవ నవసరంలేదనీ చెప్పారు.]

తర్వాత సాక్షి ఇల్లా చెప్పాడు:- శివను 1936 నుంచి ఎరుగుదును. భాగవతరును బాగా ఎరుగుదును: భర్తృహరికథ వ్రాస్తూండగా కృష్ణన్ చూశాను. అందులో అతను నటించాడు. సేలంలో శ్యామాతో ఉండగా నాయుడుతో పరిచయం అయింది. 1944 సెప్టెంబరు చివరలో కీల్పాకు న్యూటోను స్టూడియోలో జ్యూపిటరు పిక్చర్సువాళ్లు పిక్చరుకు తీస్తున్నారు. మొహుద్దీన్, కృష్ణన్ మున్నగువాళ్లు అంతా ఒక చెట్టుకింద కూర్చుని మాట్లాడుతున్నారు. కృష్ణన్ నాతో మాట్లాడలేదు. నేను లోపలికి పోతున్నా. లక్ష్మీకాంతం అనేమాట కృష్ణన్ నోటినుంచి వచ్చేసరికి తెటాలున ఆగా. సినిమా దూతలో నన్ను మధురానికి ఇష్టం వచ్చినట్లు చెడ్డగా తెగవ్రాశాడు. హిందూనేసన్‌లోగూడా మమ్మల్ని గూర్చి చాలా అపభ్రంశంగా వ్రాస్తున్నాడు. మధురం ఏడ్చిందిగూడా రూ. 50 వేలు ఖర్చుఅయినా నేను లెక్కచెయ్యను. ఆ వ్రాతలు మటుకు ఆపుచేయించాలి. అని కృష్ణన్ చెప్పాడు. నన్ను పోలీసులు మా ఇంటిదగ్గిరా, కమిషనరు ఆఫీసులోనూ పరీక్షించారు. ఉత్తరం చూపించి ఇదినీదేనా అన్నారు. అవునన్నా."

క్రాసుపరీక్ష

మున్షీగారి క్రాసుపరీక్షలో సాక్షి ఇల్లా చెప్పాడు:—ఆ ఉత్తరాన్ని 9 వ తేదీ 1-30, 2 మధ్య వ్రాశా. సాయంత్రం 6-30 గంటలకు పోస్టులో వేశా. పల్లాలవీధి, పరసువాకం, హైరోడ్డు కలిసే చోట ఉన్న టపాపెట్టెలో వేశా. నేను మణి ఇంట్లో రూ 30. లు ఇచ్చి భోంచేస్తున్నాం. ఆ రోజుల్లో మణి అక్కడే ఉండేవాడు. నేను ఉత్తరం వేసే మూడు నాల్గురోజులనుండు మణి మద్రాసునుంచి సేలంవెళ్లాడు. వెళ్లాక ఉత్తరం వ్రాయలేదని ఖండితంగా చెప్పగలను.

"నీ ఉత్తరం అందింది. సంగతులు తెలిసినవి." అని జాబులో ఉంటే జ్ఞాపకం లేదు. అంటే అతనో ఉత్తరం వ్రాశాననన్నమాట. అతను వ్రాసిన ఉత్తరం ఇంట్లో ఉండవచ్చు. రేపు వెదికి తేవటానికి వీలులేదు. ఉంటే వెదికి రేపు తెస్తాను. అప్పుడు అతనికి ఖర్చులకు తగిన డబ్బు చేతిలో లేదు. సేలం వెళ్లి పంపిస్తానన్నాడు. ఉన్నడబ్బుతో టిక్కెట్టు కొనుక్కొని సేలం వెళ్ళాడు. డబ్బు విషయమై అతన్నెవరూ మోసగించలేదు. రైలు ఎక్కించినపుడు 'నిద్రపోకు' అని చెప్పా. అందువల్ల రైల్లో అవస్థగూర్చే అతను వ్రాశాడు. "నేను మోసపోయాను" అని అందులో ఎందుకువ్రాశాడో నాకు తెలియదు.

కోర్టువారు:- ఎవరు మోసపుచ్చారు?

సాక్షి:- అతన్ని అతనే మోసపుచ్చుకున్నాడు. సేలానికి విల్లుపురం దగ్గిర రైలుమారాలి. ఇంటిఖర్చులు నన్ను చూసుకున్నాడు. "నీవు ఆ విషయమై విచారపడవలెందుకు నేను డబ్బు తెస్తా."

అని నేను వ్రాశా. గాని అర్థం నేను ఇంటికి ఖర్చులు చూస్తానని చెప్పాలగదా అనే. ఇంటిదగ్గర ఉన్నపుడు లక్ష్మీకాంతం పత్రికలో చేరుదామనుకున్నా. పట్నం రావటంతోనే ఆయన పోయిండి. అతని పద్ధతులు నచ్చలేదు. 'వీర లక్ష్మీకాంతం' చచ్చిపోయాడు అని నేనెందుకు వ్రాశానంటే బతికున్నవాడుగా ఉన్నవాడిని పేరుతోనే కీర్తిస్తాము. నేను అతన్ని గౌరవించలేదు. కాని అతని సేవల ప్రకారం మామూలుగా ఎవరు చచ్చిపోయినా విచారపడతాం. లక్ష్మీకాంతాన్ని గూర్చి అంతే. సినిమాదూత ఎప్పుడుకాని చదవలేదు. హిందూనేసన్ ఒకటి రెండుప్రతులుచదివా.

కోర్టువారు:-లక్ష్మీకాంతం నీకేమిటి?

సాక్షి: —భావి భారతవర్షం వ్యభిచారాలంతో నష్టంగాకుండా లక్ష్మీకాంతం రక్షింప సమకట్టడమే అతనిసేవ (నవ్వు)

మున్షీగారు: —అతను కవి. అందువల్ల అట్లా వ్రాశాడు (నవ్వు)

అంతటితో కోర్టువారు భలహారానికి లేచారు.

ఇవాళ 12-30 గం. దాకా రామన్న సాక్ష్యం తీసుకోవటానా తగదా అనే చర్చలమూలక కొన్ని పరిమితులకులోబడి తీసుకోవచ్చునని న్యాయమూర్తి నిర్ణయించాడు. తర్వాత రామన్న సాక్ష్యం చెప్పాడు.

మధ్యాహ్నం విచారణ

కోర్టువారు మరల నిన్న మధ్యాహ్నం సమావేశమైనపుడు శివన్ న్యాయవాది శ్యామారావు క్రాసుపరీక్షలో సాక్షికమలనాథన్ ఇల్లా చెప్పాడు:- లక్ష్మీకాంతం, శివనూ, సినిమాతూదు ప్రారంభించినప్పటినుంచీ స్నేహితులే. అంతగొప్ప స్నేహితులు కారు. ఎప్పుడూ లక్ష్మీకాంతంతో కలిసి ఉండేవాడుకాడు. సినిమాతూదు, హిందూనేసన్‌ల కాలంలో శివన్ తనకు అంగరక్షకుడుగా బాగా పనిచేశాడని భారతిదేవి పత్రిక సహాయ సంపాదకుడికి చెప్పాడు. అతడు కత్తిపడతాడని నాకు తెలుసు. అంత వస్తాదని నేననుకోలేదు. శివన్ మంచివస్తాదనీ, అందువల్ల అతనితో పొట్లాడేవాణ్ణికాననీ క్రిందికోర్టులో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నాకూ శివనుకూ ఎన్నడూ మాటలులేవు.

తర్వాత రాజబాదర్, ఆర్ముగంల న్యాయవాది సౌందరరాజన్ గారి క్రాసు పరీక్షకు సాక్షి ఇల్లా చెప్పాడు: నేను ధర్మ ధారంవరకూ చదివాననలేదు. 19 ఏట ధర్మపారం చదివానన్నాను. నేను కార్పొరేషనులో ఆశాఖ ఎత్తివెయ్యటంవల్ల అట్టెంపరు ఉద్యోగం పోయింది. కాని బర్తరఫ్ చెయ్యలేదు. ఏమీ సర్టిఫికెటు నేను తీసుకోలేదు. బకింగ్‌హాంమిల్లులో ఉద్యోగానికి నేను ఏమి సర్టిఫికెటు చూపించలేదు. అక్కడ టి. బి. కమలనాథన్ అనే నాపేరుగా చెప్పా. అక్కడ 18 మాసాలు పనిచేశా. 1944 జనవరిలో నాపై దొంగతనం నేరం ఆరోపించారు. నన్ను పోలీసులకు మిల్లు అధికారులు వప్పజెప్పినప్పుడు నన్ను సస్పెండు చేశారన్న సంగతి వారినే అడిగి తెలుసుకోండి. లక్ష్మీకాంతం ఎక్కడంతమాత్రమూ విరోధం లేదు అని చెప్పా. నవంబరు 9 వ తేదీ అతను మరణించాడు. అతని ఇంటికి నేను పోలేదు. అంత్యక్రియలకు పోలేను. అతను పోయాక అతని అన్ననూ, భార్యనూ చూశా. 12 వ తేదీన పోలీసులు నన్ను మా ఇంట్లో పట్టుకొని పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లారు. ఇద్దరు కానిస్టేబిళ్ళు వచ్చారు. నాకథప్రకారం శివన్, భాగవతరులు కలిసి ఉండగా రెండుసార్లు చూశాను. మొదటిసారి వాల్టాక్సు థియేటరులో రెండు మూడు మాటలే మాట్లాడాను. అనగా మూడు నాల్గు నిముషాలు. ఆర్ముగం లక్ష్మీకాంతానికి స్నేహితుడు.

అడ్వొకేట్ జనరల్ రాజమన్నార్ గారి పునః పరీక్షలో సాక్షి ఇల్లా చెప్పాడు:—నా మీద దొంగతనం కేసు కొట్టేశారు. సమరసం పత్రిక మొదటి ప్రతిక హిందూనేసన్‌లో ఉన్నప్పుడు చూశా. సెప్టెంబరు 23 వ తేదీ పత్రికలో నా పేరు వ్రాయలేదు. జీవరత్నం తల్లి ప్రస్తావన అందులో ఉంది. జీవరత్నం తల్లి నటి కాదు. ఆమె దగ్గిరనుంచి రూ 1500 లు పుచ్చుకొన్నట్లు తర్వాత పత్రికలో వ్రాశాడు.

22వ తేదీన నేను భాగవతరు ఇంటికి వెళ్లాగాని 25 వ తేదీన గాదు. నవంబరు 7 వ తేదీన స్వంతపనిమీద స్టేజిలోకి వెళ్లి మేకప్‌రూంలోకివెళ్లా. నేను రెండు నిముషాలు అక్కడ ఉన్నా. పావవు వెతల్చు. నేను గమనించలేదు.

కోర్టువారి ప్రశ్నకు సమాధానంగా సాక్షి స్టేజిమీద ప్రేక్షకుల కెదురుగా నుంచుంటే ఎడమవైపున ఆరూము ఉన్నదని చూపించాడు. "నేను నుంచున్న చోటుకు జ్యూరీవారు కూర్చున్న చోటుకు ఉన్నంతదూరం ఉంది. అగదికి ఒక ద్వారం నేనుచూశా. మరేమన్నా ఉన్నదేమో చూడలేదు

తను క్రాసుపరీక్షలో స్టేజివెనక ఉన్న గ్రీను రూములోకే తాను వెళ్లినట్లు సాక్షి చెప్పాడని మున్షీ గారన్నారు. "వేషాల పరికరాలు ఉండేగది ఒకటే, వేషాలు వేసుకునే రూము ఒకటీ ఉన్నయి. అతను మేకప్ రూము అని వాడుతున్నాడుగాని, మేకప్‌రూం అన్నా గ్రీన్‌రూం అన్నా ఒకటే. అతను నిన్న చెప్పినప్పుడు స్టేజికి ఎడమవైపు నున్నదని చెప్పలేదు.

కోర్టువారు: మనము చాలా లోతుల్లోకి పోతున్నాము. ఆగది సంగతి జూరీవారి నిర్ణయానికి వదిలేద్దాం.

తర్వాత రామన్న సాక్ష్యం తీసుకోవచ్చునంటూ ఆనేలా పాయింటు చిన్న పత్రికలవారు ప్రచురించరాదనీ, పత్రికలవారు న్యాయనిర్ణయానికి అవసరతను తోడ్పడుచున్నారనీ న్యాయమూర్తి చెప్పారు.

మద్రాసు రేసులు

1944 - 45

21-4-45 శనివారము

అమ్మకము

లైటన్ను, బాజ్రెస్‌పడవల అమ్మకము

పన్నెండుటన్నుల లైటర్ను, బాజ్రెను 43, 41, 40, 27, 21, 16, 15, 14, 12, 11 టన్నులవి అమ్మకమునకు దొరకును. వివరములకు: మద్రాసు యుంజనీరింగ్ కంపెని, 465-ఏ మింటుస్ట్రీటు, జి.టి. మద్రాసు.

కావలెను

మదరాసు గవర్నమెంటువారి

డిప్లొమా పొందిన ఆయుర్వేదిక్ కాంపౌండరు కావలెను. జీతము నెల 1-కి రు 20 లు. దరఖాస్తులు ఏప్రిల్ నెలాఖరులోగా ఈ క్రింది చిరునామాకు పంపవలెను.

కోటంరాజు చినహనుమంతరావు,

ట్రెజరర్, శ్రీ ఏకానందపుర్యపంథుల హాస్పిటల్, II లైన్, అరండల్ పేట, గుంటూరు.

గుమాస్తా కావలెను

కల్యాణదుర్గం పంచాయితిబోర్డు

ఒకగుమాస్తా కావలెను. ఇదివరలో

ప్రకటించిన ప్రకారము గుమాస్తా పని సలిసెం (4-4-45 నుండి) లీవు తీసుకొనవలసి వచ్చినందున ఖాళీ ఏర్పడినది. స్కూలు ఫైనలు గాని, అంతకు పైగా విద్యార్హత గాని గల వారు 30-4-45 తేదీలోగా దరఖాస్తులు పంపుకొనవలెను. జీతము రు 20-2/2-30 లు. కరువు భత్యము రు 10 లు చెల్లించబడును.

గంగారపు రామప్ప శెట్టి,

ప్రెసిడెంటు,

కల్యాణదుర్గం పంచాయతిబోర్డు, 15-4-45.

నోటీసు

తాలుకు డి॥ ము॥ కోర్టులో

O. S. 11/45

వాది:— పెనుమత్స వెంకటపరశింహ్వ రాజు గారు, స్టా॥ నోటేరు.

ప్రతివాదులు:— పెనుమెత్స వెంకటరాఘవ రాజు గారు.

వాది దాఖలు చేసిన advertisement ప్రతివాది నోటేరు గ్రామములో ఇంజిక్షన్ [illegible] remove చేసినమీదట mandatory and permanent injunctions కోరుతూ [illegible] 20-4-45 తేదీకి వాయిదా అయియున్నది.

వారణాశి విశ్వేశ్వరరావు,

ప్లీడరు.

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెనో లైఫ్ పిల్సు" అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకదినములో చక్కపరచును. వెల రు 5/8 "మెన్సో లైఫ్ స్పెషల్" ఋతుస్రావమును రెండు గంటలలో చేయుటకు శక్తిగలది. వెల రు. 12/4/- గ్యారంటి "గర్భనిరోధమునకు నంపా" 5 సం॥ తాత్కాలిక గర్భనిరోధమునకు గ్యారంటి. వెల రు 5/4 నిరంతర గర్భనిరోధమునకు రు 10/4/- పనిచేయని యెడల రు. 1,000 బహుమతి. 3 (2-30)

KAVIRAJ L. SINGHA (A.P.M.)
GAWALMANDI, LAHORE,

7,500 కేసులు నయమైనవి

టాన్సినాల్

TONSINOL

కత్తి కోతలేని నివారణ

40 దినములకు రు. 9, 20 దినములకు రు. 5 వి. పి. చార్జీలు వేరు.

టాన్సినాల్ అన్ని మందులషాపుల్లో దొరకును,

టాన్సినాల్ లేబరేటరి,

63, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

ఉత్తరవిశాఖ దుస్థితి

వైద్యసంఘం విజ్ఞాపన

బందరు, ఏప్రిల్ 14: [illegible] మెడికల్ ఎసోసియేషను [illegible] కార్యదర్శి [illegible] గారి అధ్యక్షతను [illegible] జరిగింది. శ్రీ సుబ్రహ్మణ్యంగారు, కార్యదర్శి డాం. వి. కృష్ణారావుగారు ఉత్తర విశాఖపట్నం [illegible] సభవారు ఆశించినారు. ఉత్తర విశాఖలో [illegible] [illegible] విరాళాలివ్వాలని కోరినారు.

సభానంతరం డా. [illegible] వెంకట [illegible] కార్యదర్శి [illegible] ఉత్తర విశాఖలో వైద్య సహాయానికి విరాళాలివ్వగోరగా [illegible] వైద్యులు విరాళాలు లక్ష్యపెట్టి ఇచ్చి నెలనెలా పంపుచున్నారు. [illegible] గారు దాతలకు కృతజ్ఞత తెలిపారు.

ఉత్తర విశాఖ [illegible] శ్రీ [illegible] వి. రమణయ్యనాయుడు గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. డాక్టర్ [illegible] గారు అక్కడి బాధలన్నీ విపులంగా తెలిపారు. 7 లక్షల జనం ఆకలిలో నకనకలాడు తున్నారు. [illegible] ప్రజలకు వైద్యసహాయం లేకుండా ఉన్నది. [illegible]

ఉత్తరవిశాఖజిల్లా వైద్యనిధి

[illegible]

మదనపల్లిలో ప్లేగు

ఆరోగ్యశాఖవారి రాక

మదనపల్లి, ఏప్రిల్ 13: [illegible]

జొన్నల బత్తెం

ప్రజల అవస్థలు

అనంతపురంలో ఆందోళన

అనంతపురం, ఏప్రిల్ 11: [illegible]

జాతీయ వారం

మునుసూరు

[illegible] (కృష్ణా) [illegible] 13 [illegible] 1857 [illegible]

వెహారి

[illegible] 13 వ తేదీన [illegible]

బండిపాలెం

[illegible] 12 వ తేదీన [illegible] 150 [illegible] 20 [illegible] 20 [illegible]

కర్నూలు

ఏప్రిల్ 14: [illegible]

కొణకంచి

[illegible]

ఒంగోలు

ఏప్రిల్ 14: [illegible]

పత్తికొండ

ఏప్రిల్ 13: [illegible]

తెలుగు విద్యాపీఠం విజ్ఞప్తి

[illegible]

గ్రామసేవా శిబిరం

[illegible]

బాపట్ల తాలూకా రైతుసభ

[illegible] ఏప్రిల్ 11 వ [illegible]

పెదగంజాం రైతుసభ

గుంటూరు జిల్లా పెదగంజాం [illegible] ఏప్రిల్ 12 వ [illegible] జరిగింది. [illegible]

గుంటూరు రైతు మహాసభ

తెనాలి, ఏప్రిల్ 13: [illegible]

శ్రీ ఆశాదేవి పర్యటన

[illegible] ఏప్రిల్ 13: [illegible]

వర్తక మహాసభ

18, 29 తేదీలలో [illegible]

కీ. శే. దాచేపల్లి లింగయ్యగారు.

[illegible] ఏప్రిల్ 11: [illegible]

వార్తావళి

[illegible] ఏప్రిల్ 25, 26, 27, తేదీలలో [illegible] 22 మొదలు 27 వరకు [illegible]

అంటరానితనం తొలగాలి

హరిజన సభల తీర్మానం

[illegible] ఏప్రిల్ 12 వ [illegible]

[illegible] 10 తేదీన [illegible]

మిలిటరీ ఉద్యోగిని కొట్టుట

[illegible]

ఫౌంటన్ కలాల కరువు!

[illegible] ఏప్రిల్ 15: [illegible]

చెన్నపురి ఆంధ్రమహిళాసభ హిందీ శాఖ

చెన్నపురి, ఏప్రిల్ 16: [illegible] 150-175 [illegible] 80 [illegible]

కస్తూరిబా నిధి

దేశీయ వైద్యం అవలంబించాలి

బెజవాడ, ఏప్రిల్ 14: [illegible]

మోతాదు: పిల్లలకు 5 మొదలు 10 చుక్కలు. గర్భిణీ స్త్రీలకు బాలెంతలకు, పెద్దవారికి, పాలతో గాని, నారింజ రసముతోగాని, పదిచుక్కలు.

ఖరీదు: 40 c. c. సీసా ఖరీదు రు 3—2—0 లు.

అందరు కెమిస్టులు, డ్రగ్గిస్టులవద్దను, మద్రాసు మౌంటు రోడు, మద్రాసు గవర్నమెంటు ప్రొడక్టు సేల్సు డిపోలోను దొరకును.

Adamin

HIGH POTENCY SHARK LIVER OIL

GOVT. OIL FACTORY, CALICUT.

ఘనసారచందిని

సెగలు, అంటు, గనేరి మొదలగు వ్యాధులకు — అనుపాన చందిని సహా రూ.2—8—0.

పి. శ. ఏ. అండ్ కో., పెరిదేపి, నెల్లూరుజిల్లా

"గనోక్యూల్"

అన్ని సెగలనూ అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకంటె మంచిది. అన్నిచోట్ల దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పబ్ ఆఫీసు, రాజమండ్రి.

ఎవరో ఒకరు పైకి అంటారు.....



దానితో - మరొక స్త్రీ

వితంతువవుతుంది. లేదా, కుమా

రుని కోల్పోతుంది. కాని, ఆమెకంటె

కూడా దేశం చాలా - నష్టపోవచ్చును.

ఇటువంటి తంతుల మూలంగా అనేకమంది తల్లులు, భార్యలు శోకసంతప్తులయ్యారు. ఆ నౌకలోని 30 మంది నావికులు ప్రాణాలు బాసివుండవచ్చు. ఆ వీరనావికులతోపాటు వేలకొలది టన్నుల సరకులు నీళ్ళపాలు అయిపోయాయి. ఈ సరకులు ఆహార పదార్థాలో, జ్వరపీడిత ప్రాంతాలకు అత్యవసరమైన మందులో అయివుండవచ్చును. మందులు లేక ఇంకా అనేక వేలమందికి మరణం ప్రాప్తించవచ్చు.

ఇదంతాకూడా ఎవరో ఒకరు పైకి అనడంవల్ల జరిగింది.

మన శత్రువులయొక్క గూఢచారులపై మనం ఉపయోగించగల ఆయుధం ఒకటివుంది. అది—మౌనం. మనం తెలివితక్కువగా మాట్లాడే మాటలు వారికి ఆయుధాలు; వాటినే మనపై ఉపయోగిస్తారు. మీరు ఏది మాట్లాడినా, ఏది వ్రాసినా బహుజాగ్రత్త. ఎందుకంటే, శత్రువుల గూఢచారులకు ఇంతింత ఓపికకాదు—మీరు చించిపారవేసిన కాగితాలలోని సమాచారం తెలుసుకోడానికి కష్టపడి వాటిని అతికిస్తారు. వాటిలోని సమాచారంతో వారు మన నావికులను చంపుతారు, మనకు వచ్చే సప్లయిలను నాశనంచేస్తారు.



ముఖ్యంగా ఓడల, సైన్యాల ప్రయాణాలను గురించి, కొత్తరోడ్లు, రైలుమార్గాలు, విమానాశ్రయాలగురించి మాట్లాడుకొనేటప్పుడు జాగ్రత్తగా వుండండి. ఫ్యాక్టరీలనుగురించిన సమాచారాలసయితం శత్రువులకు చాలా ముఖ్యం.

మీరుమాత్రం కాదని రూఢిచేసుకోండి

జాతీయ యుద్ధరంగంవారి ప్రకటన

AAA 1340 TG

మదరాసు రేడియో

ఏప్రెల్ 19 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30; మ॥ 2-30॥ ఏ. యస్. వెంగళ్వరాయన్ (విణ) మ॥ 1-0; సా॥ 5-30 గంగాబాయి సుబ్రహ్మణ్యం మ॥ 2-30 రా॥ 10॥యస్. నాగరాజన్. మ॥ 3-0 సా॥ 4-30 మంగళమూర్తి సా॥ 6-50 రా॥ 8-15 యస్. వి. సుబ్బులక్ష్మి రా॥ 8-15; ఎస్. వి. సుబ్బులక్ష్మి సా 7-15 ఏ. లీల. రా॥ 8-0 సుమజవ్య (తెలుగునాటకం) రా॥ 8-45 సంగీతం. లో సాహిత్యం ప్రాధాన్యం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 జపానీయ మనస్తత్వం (తెలుగులో ప్రసంగం) 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; ఏ. వి. రామస్వామి (వీణ) సా॥ 6-0; టి. మెరియానందం రా॥ 8-0 కమలా కృష్ణమూర్తి రా॥ 10-0 రికార్డులు.

మా వ్యాపారాభివృద్ధికి!

1945 మే 5 వ తేదీన వెలువడే

నర్తకి వార్షిక సంచిక

లో తప్పక ప్రకటించండి.

ఏజంట్లు కావలెను.

దేవళ్ల సూర్యనారాయణమూర్తి,

ఎడిటర్, నర్తకి, కాకినాడ.

INDIAN PEN MODEL 1944

FREE

నెలకు రు 775 లు ఆర్జించండి

మీరు నిజంగా నెల 1-కి రు 775 లవరకు ఆర్జించ ... [illegible]

NEW GOLD WORKS LTD., (A. P. M.) LAHORE.

ఓంపోసా

క్షీణరక్తము ధాతువు పురుషత్వమును యౌవ్వనమును కొరకు

టానిక్

కెమిస్టు లందరివద్దను దొరకును.

కోలా

నూతన హెయిర్ టానిక్

తలనెంట్రుకలను పెంచును

సిద్ధౌషధము

స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.

తులము రు. 4-0-0.

లక్సిల్

చాకొలెట్ బిళ్ళలవలె మంచి రుచికరమైన విరేచనకారి బిళ్ళలు.

సర్వసామాన్యముగా అందరు వాడదగినది.

LAXIL

BENGAL CHEMICAL

CALCUTTA :: BOMBAY

ఏజంట్లు:-ఎక్. రేజాయ్ గొండర్ అండ్ కో, 41, బందరువీధి, మదరాసు.

కోహినూరు ఆభరణములు

కోహినూరు ఆభరణములు 14-వ క్యారెట్టు రోల్డుగోల్డుతో తయారుచేయబడి ... 20 సంవత్సరముల నుండి హిందూదేశమందంతటను ప్రఖ్యాతి ... [illegible]

కోహినూరు రోల్డుగోల్డు కంపెనీ,

చిలకలపూడి.

3 వారాలలో యుద్ధాంతం?

లండన్ ప్రజల నిరీక్ష: మంత్రుల ప్రతీక్ష

లండన్, ఏప్రెలు 16: ఏదిని యూరోపు యుద్ధం ... ఎప్పుడు ... కనిపెట్టుకున్నారు. యూరోపు యుద్ధం అయిపోయిందన్న కబురు ఎలా తెలుస్తుందిక ... చర్చిగంటలు మోగిస్తారా లేక సైరెనులు ఊదుతారా? అనుకుంటున్నారు. సెయింట్ పాల్ దేవాలయం గంటలు మోయిచేవారు ... యుద్ధాంతం కోసం కాచుకున్నారు. సైరెనులు విరమించిన ... [illegible] ... అమెరికన్ రష్యన్ సైన్యాలు ఒకచోట కలుసుకోగానే జర్మనీతో యుద్ధం అయిపోయిందని జనరల్ ఐసెన్‌హోవర్ ప్రకటిస్తారని ఈ ఉదయం నిర్ధారణగా అంటూ ఉన్నారు. అమెరికా రష్యా సేనలు కలిస్తే జర్మనీ రెండు భాగాలై జర్మన్ సైన్యం తోపాన్ని మిత్రసేనలు పెనిరం ... గురువారంనాడు కామన్సుసభలో చర్చిలు ప్రకటన చేసేప్పుడు యూరోపు యుద్ధాంతం చెల్లిస్తారని లండనులోని రాజకీయ విశేషజ్ఞులు ... [illegible]

యూరపు యుద్ధ సమాప్తి జూన్‌లోనా?

బ్రిటన్ భారత దేశానికి రాజీసూచన చేయవచ్చునని జోస్యం

[illegible]

సమష్టి వ్యవసాయ పరిశోధన

ఢిల్లీ, ఏప్రిల్ 14: ... [illegible]

"పర్యవ్యవస్థ పాతబడిపోయింది"

గాంధి మహాత్ముని అభిప్రాయాలు

బొంబాయి, ఏప్రిలు 16: ... [illegible]

మహాత్ముని మౌనదినం

టాంగప్ ఆక్రమణ

ఆరకానులో మిత్రవిజయ ప్రావరం

[illegible]

పేరాలవంచాయతీఆఫీసరు మరణం

[illegible]

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రెల్ 17:

వేరుసెనగ: (531 పౌం డా॥ 1-కి ఎక్కువ కోట గిడ్డంగులు) క్రొత్తరకం మెషీన్‌పక్వ రిటా ... 55-12-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గండి) 1-కి ... ఎక్స్ పెల్లర్ (పీరెస్ టాక్స్‌తోసహా) రు 156 లు 157 ... 38 పౌనుగం ... 1-కి ... రాయలు (పలోరకం) 1100-కి 130-0-0 150-0-0; రెండోరకం ... 95-0-0 105-0-0; ఆముదము (బర్ డెలివరి) ఎక్కువ పెద్ద బర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగండి 200-0-0. చక్కెర: కాక్నాడ 52-6-0 53-1-0.

బంగారు, వెండి: వేరె మార్కెట్లు 1 గంటకు ధరలు 1-కి (చిల్లరధర) 51-6-0 పెద్ద బంగారు తులం 75-0-0. సీమవెండి తులము 100-కి (రెడి) 134-8-0 తులం వెండి 1-కి 1-6-0.

తోపావు మార్కెట్టు: ఇనుము కడ్డీలు 1" రు. 0-7-0 2" నుండి 3" వరకు 1 కి 0-6-6 3" నుండి 6" వరకు 0-4-0లు 0-5-0 ఇనుము ... 1 కి 1-0-0 ... నెం. 2 ... 25-0-0 ... 1¼" 1½" 8 నుండి 12-0-0 ... ¾" 2-0-0 ... ¾" 2-8-0 యం. యస్. ... 16-12-0 17-0-0 ఎం. ఎస్. ... రు. ⅛" 22-8-0 ⅛" నుండి 20-0-0 ¼" రు. 17-8-0 ... 26 బి. ... 24-8-0 24 బి. ... 23-8-0 22 బి. ... 23-8-0 ... 16 ... బి. ... 1-కి 0-7-6 లు 0-8-0 ... ⅛" 1-0-0. ½" పైగా 0-8-0 1-12-0; ... ½" నుండి ⅛ 2-8-0 ... ½" పైగా 2-8-0.

న్యూయార్కు దూదిమార్కెట్టు

న్యూయార్కు, ఏప్రిల్ 16

న్యూయార్కు దూది: మే 22.40 / 22.41 జూలై 22.31 / 22.31 అక్టోబరు 21.95 / 21.95 డిసెంబరు 21.86 / 21.87 జనవరి 21.79 / 21.79 మార్చి 21.78 / 21.78 మే 21.69 / 21.69 జూలై 21-55/21-55.

మిడ్లింగ్ రోజరు		22.75
జూలై (గడ్డరకం)		22.32
(కట్టరకం)		22.21

జూలై వాయిదా ధరలు

సింగిల్‌పరకా వెలు	22.24
...	22.31

ఏప్రిల్ 17 బొంబాయి ధరలు:

	ముగింపు ధరలు	
అమెరికా దూది మే	419-8	419-0
" జూలై	434-4	434-4
" సెప్టెంబరు	445-0	445-4
షేర్ సెంట్రల్ బ్యాంకు	132-0	132-4
.. పెద్దపెద్దరకం	129-8	129-0
బంగారు షేరు	73-4	73-8
.. పెద్దపెద్దరకం	72-12	73-3
చిన్నరకం	51-4	50-8-0

యౌవనం అంటే ఒక విషయం

అందం అంటే మరొక విషయం

ప్రత్యేకమైన అందంగురించి పూర్వకవి వర్ణిస్తారు. ... స్టాండర్డ్ ... [illegible]

స్టాని ఫ్రీట్

స్టార్ ఫ్యాక్టరీల్ అండ్ కం. లిమిటెడ్.

... బొంబాయి మెడ్రాస్ కలకత్తా అమృతసర్

ధరల కంట్రోలు — ప్రభుత్వం మీకు సహాయపడుతున్న విధం

కొంటదిల్యాలు, కొంటలాభం నిరోధకచట్టము ననుసరించి సివిల్ సప్లయిల కంట్రోలుకు ఖరరులను మీకు అన్యాయాలు జరగకుండా చూచే నిమిత్తము ఎన్నో అధికారములు ఉన్నవి.

ఉదాహరణకు, ఆయన—

1 వర్తకుడు తనచేసే వ్యాపారంగురించిన అక్కౌంట్లను, తదితర రికార్డులను సరిగా వుంచమని చెప్పవచ్చు. అతనికి సంబంధం కాని వ్యాపారం గురించి అయినాసరే సమాచారం సేకరించి పంపవలసిందని ఆయన ఆ వర్తకుని ఆజ్ఞాపించవచ్చు.

2 వర్తకుడు తన వస్తువులను తనిఖీ చూడమని ఆయన ఆజ్ఞాపించవచ్చు. ఒక గెజెటెడ్ ఆఫీసరు వచ్చి సోదాచేసే నిమిత్తము వ్యాపారస్థలంలోనికి రానియ్యమని ఆ ఉత్తరువు చెయ్యవచ్చు.

3 అనుమానం కలిగితే వర్తకునివద్దవున్న సరుకులను స్వాధీనం చేసుకోవచ్చు.

4 సరుకుల దిగుమతికి ఎంత వ్యయమయినదో వర్తకుడు ఆయన నిర్ణయించవచ్చు. అంతకంటె ఎక్కువ అమ్మరాదు. ఆయన నిర్ణయించిన ధరలోనే అమ్మాలి.

5 ఏ సరుకు ఏ ప్రాంతంలో ముఖ్యంగా అవసరమో నిర్ణయిస్తారు. దానిప్రకారం ఆయన తెలిపినవారికి మాత్రమే సరుకులను అమ్మవలెను. ఈ విధంగా సరుకులు పంపిణీ నిమిత్తం ఆయన అమ్మకము లపై ఉత్తరువు చేస్తారు.

6 వర్తకులుగాని, వస్తునిర్మాతలుగాని తమవ్యాపారస్థలములో అందరికీ కనబడేట్లు కంట్రోలు ధరల పట్టికలు ప్రేలాడ కట్టాలని ఆయన ఆజ్ఞాపించవచ్చు.

ఈ చట్టము ఆహారధాన్యాలకు తప్పింది మిగతా అన్నివస్తువులకు వర్తిస్తుంది. అప్పుడప్పుడు ప్రభుత్వం మినహాయింపు చేసేవాటికికూడా వర్తించదు. మినహా ప్రచారంలోవున్న అనేక వస్తువుల పంపకంలో ఇదివరకే గరిష్టధరలు నిర్ణయించబడ్డాయి. ఈ సందర్భమైన ప్రకటనల కాపీలను మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్, సివిల్ లైన్స్, న్యూఢిల్లీ, అని వ్రాసి తెప్పించుకోవచ్చును.

వర్తకుడు మీకు ఎక్కువ ధరవేసినట్లు అనుమానముంటే, మీ స్థానిక సివిల్ సప్లయిల ఆఫీసరుకుగాని, లేదా, మీకు యిష్టమైతే ఈ కాలముగాని ఫిర్యాదు చెయ్యడానికి సంకోచించవద్దు. మీ ఫిర్యాదుగురించి వెంటనే దర్యాప్తు చెయ్యబడుతుంది.

గమనింపు: కొన్ని సందర్భాలలో దోషం ఆరోపించబడిన వ్యక్తియే తను నిర్దోషిఅయినట్లు రుజువుచేసుకోవాలి. అతను దోషియని ప్రాసిక్యూషనువారు రుజువుచెయ్యవలసినవసరంలేకుండా, అతనే, తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవాలి.

రూ. 15,000 ల జరిమానాలు, ఖైదు

దొంగలాభాలకు కఠినశిక్ష ... [illegible] ... 15,000 రూపాయల జరిమానా, 6 నెలల ఖైదు శిక్ష విధించబడ్డాయి.

ఇటువంటి వార్తలన్ని రేటితెస్తున్నాము. ... [illegible]

యదార్థములు తెలుసుకోండి

మీ హక్కులను కోరండి

HOARDING & PROFITEERING

HPPO

PREVENTION ORDINANCE

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్, న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన

AAA 1326 TG

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras